క్లుప్తంగా

జ్వరాల నియంత్రణకు అన్ని చర్యలు



ఉద్యోగులకు సూచనలు చేస్తున్న నాగపద్మజ

ఏన్కూరు: సీజనల్ జ్వరాల వ్యాధుల కట్టడికి వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగులు అన్ని చర్యలు తీసుకోవాలని జెడ్పీ డిప్యూటీ సీఈఓ నాగపద్మజ సూచించారు. ఏన్కూరు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని గురువారం తనిఖీ చేసిన ఆమె ఓపీ రికార్డులు, ఉద్యోగుల హాజరు రిజిస్టర్లు పరిశీలించాక మాట్లాడారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాక నిరంతరం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జీవీఎస్.నారాయణ, వైద్యులు బి.రాములు, మౌనిక, ఉద్యోగులు తుమ్మలపల్లి కృష్ణ, గోపాలకృష్ణ, రాంకీ, రమణ పాల్గొన్నారు.

బాలిక విద్యను ప్రోత్సహించాలి

ఏన్కూరు: బాలిక విద్యను ప్రోత్సహించాలని తహసీల్దార్ సీహెచ్ శేషగిరిరావు కోరారు. గురువారం స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన సందర్శించారు. పాఠశాలలో వంటగదులను, రిజిస్టర్లను, పాఠశాల పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి లావణ్య పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి



ఎయిడ్స్ బులెటిన్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి ప్రశాంతి

మధిర: ప్రతి ఒక్కరూ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని మధిర కోర్టు నాయమూర్తి ప్రశాంతి, ఆదరణ సేవా ఫౌండేషన్ ప్రముఖ సామాజిక సేవకుడు లంకా కొండయ్య తెలిపారు. బుధవారం న్యాయమూర్తి సేవా ఫౌండేషన్ సందర్శించి.. 'ఎయిడ్స్ బులెటిన్ 'పోస్టర్‌ను ఆవిష్కరించారు. కొడయ్య చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ బాధ్యులు, పారా లీగల్, హ్యూమన్ రైట్స్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నీరొచ్చే వేళాయే..



గడ్డి, పిచ్చిమొక్కలతో నిండిన సిరిపురం మేజరు కాల్వ

- అస్తవ్యస్తంగా ఎన్నెస్పీ మేజర్, మైనర్ కాల్వలు
- అల్లుకుపోయిన గుర్రపు డెక్క, పిచ్చి మొక్కలు
- ఫలితంగా నీటి సరఫరాలో ఇక్కట్లు
- టెండర్లు పిలిచిన అధికారులు..
- ఆసక్తి చూపని కాంట్రాక్టర్లు

తల్లాడ: నాలుగు దశాబ్దాలుగా పంటలకు నీరందిస్తున్న నాగార్జున సాగర్ కాల్వలు(ఎన్నెస్పీ) గత పదేళ్లుగా మరమ్మతులకు నోచుకోక అధ్వానంగా తయారైంది. దశాబ్ద కాలంగా కాల్వలకు నిధులు మంజూరు కాక పోవటంతో కాల్వలు మరమ్మతులకు నోచుకోలేదు. దీంతో కాల్వలు అడవిని తలపిస్తూ.. సాగునీటి సరఫరాకు ఆటంకంగా ఉన్నాయి.

పూర్తిస్థాయిలో సాగర్ నీటిమట్టం..

ఈ ఏడాది సాగర్ జలాశయం నిండి నీటి సరఫరాకు సిద్ధమైన తరుణంలో చివరి భూములకు నీరందే విషయం ప్రశ్నార్థకంగానే ఉంది. ఇటీవల జంగిల్ క్లియరెన్స్‌కు టెండర్లు పిలిచినా.. కాంట్రాక్టర్లు ఒక్కరూ కూడా ముందుకు రాలేదు. మరికొద్ది రోజుల్లో మండలంలోని మేజరు కాలువలకు నీటిని విడుదల చేయనున్న తరుణంలో కాలువల్లో పూడిక పేరుకు పోవడం, గుర్రపు డెక్క, చెత్త చెదారం, పిచ్చి చెట్లు దట్టంగా పెరిగి అల్లుకు పోవడంతో సాగునీటి సరఫరాకు ఆటంకం కల్గుతుంది. వీటితో పాటు మేజరు కాల్వల డ్రాపులు, యూటీలు దెబ్బతిన్నాయి. పలు చోట్ల తూములు కూడా పనిచేయటం లేదు. దీంతో ప్రతీ ఏటా లాగానే ఈ సారికూడా పూర్తిస్థాయిలో నీరందడం కష్టమే..

దశాబ్దకాలంగా మరమ్మతులు లేవు

ఎన్నెస్పీ కాల్వలను 1977లో నిర్మించారు. ఎన్నెస్పీ కాల్వలకు గత పదేళ్లుగా మరమ్మతులు లేవు. తల్లాడ సబ్ డివిజన్ పరిధిలో ఎన్నెస్పీ కింద సిరిపురం, రామచంద్రాపురం, గూడూరు1, 2, పుణ్యపురం, బస్వాపురం మేజర్లు ఉన్నాయి. వీటికింద 34మైనర్లు ఉన్నాయి. అయితే సిరిపురం మేజర్ కాల్వ కిందనే సుమారు 12వేల ఎకరాల్లో ఆయకట్టు సాగవుతుంది.

కాంట్రాక్టర్ల అనాసక్తి..

తల్లాడ మండలంలో జంగిల్ క్లియరెన్స్ కోసం వారం రోజుల క్రితం టెండర్లు పిలవగా కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాలేదు. ఎస్సీ రిజర్వేషన్ కింద కాంట్రాక్టర్లను పిలవటంతో ముందుకు రాలేదు. మళ్లీ జనరల్‌లో టెండర్లను పిలిచేందుకు అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఈ లోగా నీరు వస్తే మరమ్మతులు చేయటం కష్టమే.

ముందుకు రాని కాంట్రాక్టర్లు..



నాగార్జున సాగర్ కింద ఉన్న మేజర్లు, మైనర్లు మరమ్మతులు నోచుకోక పోవటంతో అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఉపాధి హామి పథకంలో పూడిక తీసినా వర్షా కాలంలో విపరీతంగా గడ్డి పెరిగి కాల్వల్లో నీటి సర ఫరాకు ఆటంకంగా ఉంది. మండలంలోని మేజర్ కాల్వల్లో జంగిల్ క్లియరెన్స్ చేసేందుకు ఇటీవల ఎస్సీ రిజర్వేషన్ పద్ధతిలో టెండర్లు పిలవగా ఎవరూ ముందుకు రాలేదు.

– వి.శ్రీనివాసరావు, ఇరిగేషన్ డీఈ

కాల్వలను బాగు చేయాలి..



ఖరీఫ్ సీజన్లో నీరు విడుదల చేసు సమయం వచ్చింది. అయినా కాల్వలు మరమ్మతులకు నోచుకోలేదు.కొన్ని చోట్ల డ్రాపులు కూడా పగిలిపోయాయి. పూడిక పేరుకు పోయింది. వీటి వల్ల కాలువల్లో నీటి సరఫరా సరిగా జరగడం లేదు. వెంటనే కాల్వల్లో అడ్డుగా ఉన్న గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించాలి. కాల్వలు బాగో లేక 100 క్యూసెక్కుల నీటిని మాత్రమే మేజరు కాల్వలకు నీటిని వదులుతున్నారు.

– మొక్కా రాము, రైతు, తల్లాడ

ఆయకట్టు రైతుల ఆశలు ఆవిరి

25 సంవత్సరాలుగా ఇదే తంతు



చెత్త పెరిగిన నూకాలంపాడు మేజర్‌కాల్వ

ఏన్కూరు: సాగర్ జలాలు వస్తాయని బీడు భూములు సస్యశ్యామలం అవుతాయని అనుకున్న ఆయకట్టు రైతుల ఆశలు ఆవిరి అయ్యాయి. మండల పరిధిలోని నూకాలంపాడు మేజర్‌కాల్వ తూతకలింగన్నపేట నుంచి జన్నారం మీదుగా నూకాలంపాడు వరకు సుమారు 14కిలోమీటర్లు ప్రవహిస్తుంది. మేజర్ కాల్వ ప్రారంభం అయినప్పుడు అరకొర నీరు వచ్చినప్పటికీ.. గత 25 సంవత్సరాలుగా ఈ కాల్వలో నీరు పారడం లేదు. లోతట్టు ఉన్న ప్రాంతం వరకు వచ్చి అక్కడితో నీరు ఆగిపోతుంది. దీంతో నిరుపేద రైతులు భూములు తడవడం లేదు. ఈ కాల్వ క్రింద రైతులు ఆరుతడి పంటలు వేసుకుంటున్నారు. కొంత మంది రైతులు బోర్లు, బావుల క్రింద పంటలు సాగు చేస్తున్నారు. నూకాలంపాడు మేజర్ కాల్వ క్రింద 800 ఎకరాల్లో జన్నారం రైతులు, 600 ఎకరాల్లో నూకాలంపాడు రైతుల సాగుచేసుకుంటున్నారు. ఈ కాల్వమొత్తం చెత్తాచెదారం నిండిపోవడంతో నీరు ముందుకు కదలడం లేదు. పూడికతీత పనులు చేస్తే చివరి భూములకు నీరు చేరుతుంది. విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిదులకు తెలిపినా ప్రయోజనంలేదు. ఇప్పటికైన అధికారులు స్పందించి నూకాలంపాడు మేజర్ కాల్వలో చివరిభూముల వరకు నీరు అందేల చూడలాని రైతులు కొరుతున్నారు.

బందోబస్తు మధ్య ఆలయ భూముల వేలం



వేలం నిర్వహిస్తున్న దేవాదాయశాఖ అధికారులు

కొణిజర్ల: కొణిజర్ల మండలం బొట్లకుంటలో రెండు వర్గాల మధ్య విభేదాల కారణంగా రామాలయ భూముల కౌలు వివాదస్పదంగా మారడంతో గురువారం పోలీస్ బందోబస్తు నడుమ దేవాదాయ శాఖ అధికారులు వేలం నిర్వహించారు. గ్రామంలోని సర్వే నంబర్ 298, 348లో సుమారు 4.20 ఎకరాల దేవుడి మాన్యం ఉండగా, రెండు వర్గాల వారు గొడవ పడి కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు పోలీసుల గురువారం వేలం నిర్వహించగా, వైరా ఏసీపీ ఎం.ఏ. రహమాన్, సీఐలు సాగర్, మధు, రమేష్, మరో 90మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటుచేశారు. ఈమేరకు వేలంలో 16మంది పాల్గొనగా గ్రామానికి చెందిన తడికమళ్ల సుధాకర్ రూ.54 వేల కౌలుతో రెండేళ్ల పాటు అప్పగించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఉద్యోగులు జగన్మోహనరావు, వెంకటేశ్వరరావు, శేషయ్య, ఈఓ శ్రీకాంత్, అర్చకులు వీరభద్రశర్మ, ఎస్‌వీ.కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

సత్తుపల్లిరూరల్: అరు నెలలుగా పెండిగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు చెల్లించాలని ఏఐటీయూసీ ఖమ్మంజిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ కోరారు. గురువారం మధ్యాహ్న కార్మికులతో కలిసి ఎంఈఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి ఎంఈఓ నక్కా రాజేశ్వరరావుకు సమస్యలతో కూడి వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు రామారావు, బసవయ్య, మధ్యాహ్న వర్కర్ల యూనియన్ సత్తుపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకమ్మ, లక్ష్మి, రహిమున్నీసా, సీత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం



వైరాలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా: అన్నివర్గాల ప్రజల సంక్షేమం కేవలం ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. గురువారం వైరాలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామన్నారు. సీఎం రేవంత్ సారధ్యంలో రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కేవీ శ్రీనివాస్, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..

చింతకాని: మండలంలోని జగన్నాధపురం గ్రామంలో లబ్ధిదారులకు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామానికి చెందిన కోపూరి వెంకటేశ్వర్లు, పిట్టల నరేష్ లకు వైద్య ఖర్చుల నిమిత్తం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సిఫార్సుతో మంజూరైన రూ.84 వేల చెక్కులను అందిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగార్జున్, ప్రగతి, హరీష్, పుల్లయ్య, కృష్ణ, ప్రసాద్, వెంకటేశ్వర్లు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నానో యూరియాపై అవగాహన

వైరారూరల్: మండలంలోని వల్లాపురం గ్రామంలో అశ్వారావుపేట కళాశాల విద్యార్థినులతో కలిసి మండల వ్యసాయశాఖ అధికారి మయాన్ మంజుఖాన్ గురువారం నానో యూరియా, నానో డీఏపీపై రైతులకు అవగాహన కల్పించారు. సాధారణ యూరియా కంటే నానో యూరియా ఆర్థిక ఫలితాలను చూపుతుందన్నారు. పీఎస్‌బీ వినియోగం వలన భూమిలో లభ్యం కాని స్థితిలో ఉన్న డీఏపీను కరిగించి మొక్కకు అందిస్తుందని, దీంతో రైతులు అధిక డీఏపీని వినియోగించాల్సిన అవసరం ఉండదని వివరించారు. ఈఏఓ ఆలూరి వాసంతి, రైతులు తుమ్మల రాణాల ప్రతాప్, నల్లమోతు శ్రీనివాసరావు, గుమ్మా నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెంలో..

ఎర్రుపాలెం: మండలకేంద్రంలో గురువారం నానో యూరియా ఎరువు వినియోగంపై రైతులకు మధిర ఏడీఏ ఎస్.విజయ్‌చంద్ర అవగాహన కల్పించారు. పత్తి చేలో నానో యూరియా వాడే విధానాన్ని రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏఓ బి.సాయి శివ ఏఈఓలు బాలకృష్ణ, కృష్ణకుమారి, గోపి, వెంకటేష్, సురేష్, సింధూర్ తదితరులున్నారు.



ఎర్రుపాలెం: అవగాహన కల్పిస్తున్న ఏడీఏ విజయ్‌చంద్ర

గ్రామీణ కృషి అనుభవం అవసరం



వెంకటాపురం గ్రామ పంచాయతీలో పటాలు వేసిన విద్యార్థులు

ముదిగొండ: వ్యవసాయ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం ఎంతో ముఖ్యమని కేవీకే వైరా ఇన్‌చార్జ్ టి.పావని అన్నారు. గురువారం వెంకటాపురం జీపీలో నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట విద్యార్థులు పాల్గొని వ్యవసాయ విధానాలు, స్థితిగతులు తెలుసుకుని గ్రామీణ వ్యవసాయ విశ్లేషన(పీఆర్ఏ) కార్యక్రమం ద్వారా అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వెంకటాపురం గ్రామం యొక్క సామాజిక పటం, వనరుల పటం, సీజనల్ క్యాలెండర్, కదలిక పటం, మాతృక పటం, పై చార్ట్, టైమ్ లైన్, బార్ చార్ట్, సమస్య చెట్టు, వంటి పలు విధానాలు ఉపయోగించి ఊరి యొక్క స్థితిగతులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాదులు డాక్టర్ ఐ.కృష్ణ తేజ, విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అండర్ బ్రిడ్జి లేక ఇక్కట్లు



రైల్వే ట్రాక్ వద్ద వేచి ఉన్న స్కూల్ పిల్లలు, ప్రయాణికులు

బోనకల్: రైల్వే ట్రాక్ వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైల్వే అండర్‌బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. మండలంలోని గోవిందాపురం(ఏ) గ్రామం వద్ద ఉన్న రైల్వేట్రాక్ వలన గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే ట్రాక్ వలన బస్సు సౌకర్యం కూడా లేకపోవడంతో బస్సుల కోసం స్కూల్ పిల్లలు, గేటు తెరవక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అండర్ బ్రిడ్జి విషయమై అనేకమార్లు రైల్వే అధికారులకు తెలిపినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి మారుమూల ప్రాంతంలో ఉన్న గోవిందాపురానికి రాకపోకల కోసం అండర్ బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

మంత్రి పొంగులేటి గృహప్రవేశం



పూజలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కుటుంబ సభ్యులు

కల్లూరురూరల్: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్వగ్రామమైన కల్లూరు మండలంలోని నారాయణపురంలో గురువారం తెల్లవారుజామున నూతన గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజామున 4.30 గంటలకు వేద పండితుల మంత్రోచరణలతో పూజా కార్యక్రమాలు, యజ్ఞం నిర్వహించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన సతీమణి మాధురి, తల్లి స్వరాజమ్మ, సోదరుడు పొంగులేటి ప్రసాదరెడ్డి – సతీమణి శ్రీలక్ష్మి దంపతులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ..

కల్లూరురూరల్: మండలంలోని పలు గ్రామాల్లోని బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. వెంకటాపురంలో వినుకొండ సుశీలమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. మాజీ ఎంపీటీసీ సభ్యులు దుర్గయ్య కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా ఆయనను పరామర్శించారు. తాళ్లూరులో మట్ట హనుమంతరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా పెద్దకోరుకొండి గ్రామంలో కోమటి రామకృష్ణ, పోచవరం దళిత కాలనీలో పలు కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు అజయ్‌కుమార్, పోచారం సొసైటీ చైర్మన్ అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుండ్ల రాకేష్ కుటుంబానికి..

తల్లాడ: తల్లాడకు చెందిన గుండ్ల రాకేష్ ఇటీవల షటిల్ ఆడుతూ మృతి చెందగా ఆతని కుటుంబాన్ని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గురువారం పరామర్శించి.. రాకేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం నాయకులు కూడా కుటుంబాన్ని పరామర్శించి.. నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వీరమోహన్‌రెడ్డి, కాపా సుదాకర్, సత్తుపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, బీజేపీ, సీపీఎం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

తాగునీరు కలుషితం.



సత్తుపల్లిలోని సిద్ధారం రోడ్డులో టాలెంట్ స్కూల్ సమీపంలో చాలా కాలంగా పైపులైన్ పగిలి లీకేజీ అవుతుంది. తాగునీరు వృథా కావడం తోపాటు.. బురదనీరు మళ్లీ పైపుల్లోకి చేరుతోంది. కలుషితమైన నీటిని ఆ ప్రాంత వాసులకు సరఫరా అవుతుండడంతో వ్యాధులు ప్రబల్లే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు పైపులైన్ మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. - సత్తుపల్లిటౌన్

ప్రశ్నించాల్సిన అధికారి : వి.సురేష్, మున్సిపల్ ఏఈ, సత్తుపల్లి
సెల్ నంబర్ : 90306-13631

సంక్షిప్త సమాచారం

వితరణల వెల్లువ..

బిగ్‌హెల్ప్ సంస్థ వితరణ



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

సత్తుపల్లి: పట్టణంలోని పాతసెంటర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో గురువారం బిగ్‌హెల్ప్ సంస్థ ఆధ్వర్యాన 20మంది విద్యార్థులకు ఆర్థికస ఆయం, ప్రోత్సాహక బహుమతులు అందించారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రతిభావంతులైన విద్యార్థులకు ఈ బహుమతులను ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఆర్.శైలకుమారి, ప్రసాద్, రత్నాకర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహహస్తం ఫౌండేషన్..

కొణిజర్ల: మండలంలోని ఎంపీపీఎస్ తనికెళ్ల హరిజన వాడ, ఎంపీ యూపీఎస్ చిన్నగోపతి పాఠశాలల విద్యార్థులకు స్నేహహస్తాలు ఫౌండేషన్ వారు గురువారం నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, డ్రాయింగ్ బుక్స్ ఇతర సామగ్రి వితరణగా అందజేశారు. వీటిని స్థానిక ఎంఈఓ అబ్రహం చేతుల మీదుగా చిన్నారులకు పంపిణీ చేసి.. ఫౌండేషన్‌కు ధన్యావాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రామ్మోహన్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పలకలు, స్నాక్స్ పంపిణీ..

సత్తుపల్లిటౌన్: స్వర్ణిక దివ్యాంగుల సేవా ఆశ్రమ ఆధ్వర్యాన పట్టణంలోని గాంధీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం పలకలు, స్నాక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చక్రపాణి, ఆశ్రమ నిర్వాహకులు వలపర్ల రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు, రొట్టెలు..

తల్లాడ: తల్లాడ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఇటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ జిల్లా సహాయ కార్యదర్శి దారా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పేదలకు సేవ చేయడంలోనే ఆనందం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఐ.రత్న మనోహర్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కోడూరు నాగేశ్వరరావు, డీసీ దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, గుడిపల్లి బాలకృష్ణ పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

మధిర: మధిర పట్టణంలోని శ్రీ దివ్య శిరిడి సాయి బాబా మందిరంలో గురువారం భక్తులకు అన్నదానం చేశారు. ముందుగా స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వంకాయల పాటి సాయి తేజ, కీర్తన దంపతుల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కృష్ణ, చలువాది చిన్న కృష్ణమూర్తి తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గురువారం దాతల సహకారంతో భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్‌సరఫరాలో అంతరాయం

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి 33/11కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని ద్వారకాపురి కాలనీ మెయిన్‌రోడ్‌పై విరిగిన విద్యుత్ స్తంభాన్ని మార్చేందుకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని గురువారం ఏఈ శరత్‌బాబు తెలిపారు. ద్వారకాపురి కాలనీ, గాంధీనగర్, జూపల్లి ఆస్పత్రిరోడ్ ప్రాంతాల్లోని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎరువుల దుకాణంలో తనిఖీలు

ముదిగొండ: మండలంలోని వనంవారికిష్టాపురంలో గల తెలంగాణ ఆగ్రోస్ ఫెర్టిలైజర్ ఎరువుల దుకాణాన్ని ఏఓ సరిత, ఎస్ఐ గుమ్మడి హరిత గురువారం సందర్శించారు. దుకాణలో స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అనుమతులు లేకుండా విక్రయిస్తున్న ఎరువులను అధికారులు సీజ్ చేశారు. అనుమతులు లేకుండా ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారులను హెచ్చరించారు.

విద్యుత్‌శాఖ పొలం బాట

వైరారూరల్: మండలంలోని స్టేజీపినపాక గ్రామంలో గురువారం విద్యుత్‌శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. వరిగిన విద్యుత్ స్తంబాలు, విద్యుత్ లైన్లకు మరమ్మతులు చేశారు. విద్యుత్ మోటార్లకు కెపాసిటర్ అమరిస్తే కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏఈ పి.సుందర్‌కుమార్, లైన్‌మెన్ పి.కృష్ణయ్య, అసిస్టెంట్ లైన్‌మెన్ బి.వీరభద్రం, మాజీ ఎంపీటీసీ కృష్ణారావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

చేతుల పరిశుభ్రతతో ఆరోగ్యం

మధిర: ప్రతి ఒక్కరూ తమ చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, తద్వారా రోగాల భారీన పడకుండా ఉంటామని హెల్త్ సూపర్‌వైజర్ లంకా కొండయ్య అన్నారు. గురువారం తొండల గోపవరం జీపీలోని ప్రాథమిక పాఠశాలలో.. దెందుకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి పృథ్వీరాజు ఆధ్వర్యంలో పారామెడికల్ సిబ్బంది విద్యార్థులకు ×చేతులు శుభ్రం – ఆరోగ్యం భద్రం॰అంటూ అవగాహన కల్పించారు. అనంతరం చిరు వ్యాధులకు తగిన మందులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపిచంద్, వైద్య సిబ్బంది భారతి, విజయమ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి సురేష్

బోనకల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బండి సురేష్ కోరారు. గురువారం మండలంలోని రాపల్లి గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక ఎన్నికలు దగ్గరకు వచ్చినందున గ్రామాల్లో హడావిడి కనిపిస్తుందన్నారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా దరఖాస్తులు చేయించాలన్నారు. ఎరువుల కొరతపై రైతుల పక్షాన పోరాడాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ సహాయ కార్యదర్శి జితేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, రవిబాబు, గాంధీ, రహీం, నీరజ, ఆనందరావు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

ముదిగొండ: మండలంలోని కమలాపురం, యడవల్లి, యడవల్లి లక్ష్మీపురం గ్రామాల్లో ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ తీగలను తొలగించేందుకు, నూతన విద్యుత్ కనెక్షన్లను ఇచ్చేందుకు ఆ శాఖ అధికారులు నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. గురువారం ఆయా గ్రామాల్లో అవసరమైన ప్రాంతాల్లో పాత లైన్లను మార్చడంతో పాటు కొత్త ఎల్టీ లైన్లను ఏర్పాటు చేశారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త కనెక్షన్లను ఇచ్చారు. కార్యక్రమంలో ఏడీఈ బి.రామకృష్ణరావు, ముదిగొండ, పమ్మి ఏఈలు ఎం.శ్రీనివాసరావు, వి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

బోనకల్: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని కోరుతూ సీపీఎం నాయకులు గురువారం తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్‌రావు మాట్లాడుతూ.. ఇందిరమ్మ గ్రామకమిటీలకు ఉన్న అర్హత ఏంటని ప్రశ్నించారు. వాటిని రద్దు చేసేవరకు పోరాడతామన్నారు. గ్రామసభల ద్వారా అధికారులే లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, శ్రీను, సునీత, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలు నిర్వహించాలి

కొణిజర్ల: భూ సమస్యలపై పోరాడి.. ఎన్‌కౌంటర్ చేయబడిన పూనెం లింగన్న స్ఫూర్తితో కార్యకర్తలు భూ పోరాటాలు నిర్వహించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వైరా సబ్ డివిజన్ కార్యదర్శి షేక్ ఖాసీమ్ పిలుపునిచ్చారు. గురువారం కొణిజర్లలో లింగన్న 6వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఖాసీం మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను లింగన్న వ్యతిరేకించాడన్నారు. సబ్ డివిజన్ నాయకులు కిషన్, ఖాసీమ్ ఖాన్, ఉపేందర్ పాల్గొన్నారు.

చంద్యాతండాలో వైద్య శిబిరం

కల్లూరురూరల్: మండలంలోని చంద్యాతండాలో గురువారం వైద్య, ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులపై గిరిజనులకు అవగాహన కల్పించారు. తండాలోని ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే చేశారు. పలువురికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దాసరి చంద్రశేఖర్, చెన్నూరు ప్రభుత్వ డాక్టర్ నస్రిన్ తబ్బుస్సుం, సూపర్‌వైజర్ శ్రీకర్, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న నాయకులు

కారేపల్లి: కారేపల్లిలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల గురువారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. సోనియాగాంధీ నేతృత్వంలో ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్వరాష్ట్రం తెలంగాణాను ఇచ్చిందని, తెలంగాణ వచ్చిన తర్వాత 10ఏళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏం న్యాయం చేయలేక పోయిందన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, ఎండీ హనీఫ్ పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.
జి. శ్రీనివాస్, ACM - 70754 60585 రమేష్, ACO-9059115968
ఖమ్మం ఎన్ ఉపేందర్ - 99591 24151 మధిర ఎస్.కె. సైదులు - 90524 34278
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083
సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24
మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600
రవికుమార్ - 99499 27792
ఎన్ జయరాజు - 96528 68642

కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు అజయ్‌కుమార్, పోచారం సొసైటీ చైర్మన్ అం